క్లుప్తంగా

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

కనిగిరి రూరల్: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ ప్రతి ఇంటా సంతోషపు కాంతులు నింపాలని ఆకాంక్షించారు. రంగు రంగుల దీపాలు వెలిగించి ఘనంగా వేడుకలను జరుపుకోవాలన్నారు. అలాగే పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు: ప్రజలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగ దీపావళి అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో చెడు తొలగి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా శుభాకాంక్షలుతెలిపారు.

సింగరాయకొండ: నియోజకవర్గ ప్రజలకు కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

విద్యార్థులకు ఆటల పోటీలు

వెలిగండ్ల: బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు భాస్కర్‌రావు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు 20వ తేదీ బహుమతులు అందచేస్తామని పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కనిగిరి రూరల్: కనిగిరి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై ఆదివారం డయల్ యువర్ డీఎం నిర్వహించనున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆర్టీసీ సౌకర్యాలపై, ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలపాలన్నారు. ప్రయాణికులు 9959225701కు కాల్ చేయాలని చెప్పారు.

మాలకొండ ఆదాయం రూ.7,46,071

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.7,46,071 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.25,120, తలనీలాలు రూ.28,300, ప్రత్యేక దర్శనం రూ.2,07,100, లడ్డుప్రసాదాలు రూ.2,06,005, అన్నదానం రూ.2,03,880, రూమ్‌అద్దెలు రూ.26,910 వచ్చినట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

కనిగిరి రూరల్: గ్రామీణ ప్రజలకు విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ ఇండ్లా ధనలక్ష్మి అన్నారు. మండలంలోని బల్లిపల్లిలో రివ్యాంప్ట్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం ద్వారా చేపట్టనున్న విద్యుత్ పనులకు శనివారం శ్రీకారం సర్పంచ్ ఇండ్లా ధనలక్ష్మి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కోటంశెట్టి మోహన్ రావు, ఎల్ఎం నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. కె.మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

టీకాలతో అనారోగ్య సమస్యలు దూరం

కనిగిరి రూరల్: బాల్య టీకాలు వేయిస్తే చిన్నారులను అనారోగ్యాలు రాకుండా రక్షణలా ఉంటాయని మున్సిల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ఒకటవ సచివాలయంలో శనివారం చిన్నారులకు వేసే టీకాల వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కౌన్సిలర్లు రామన బోయిన శ్రీను, దాసరి మురళీ, కోఆప్షన్ సభ్యుడు జీ అబ్రహం లింకన్, ఏఎన్ఎం షకీలా, ఆశా కార్యకర్తలు, ఆదిలక్ష్మీ, లక్ష్మమ్మ, నాగమణి పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత అబుల్‌కలాం



ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

● ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: దేశ సమైక్యత కోసం పోరాటం చేసిన నేతల్లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి మరువలేనిదని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ మొదటి విద్యాశాఖ మంత్రి దేశ అక్షరాస్యతను పెంచేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు అద్భుతమన్నారు. టువంటి మహనీయులను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, వక్ఫ్‌బోర్డు మెంబర్ సంధానిబాష, మస్తాన్‌వలి, రహీమ్, హమీద్, జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

పామూరు: విద్యారంగానికి భారతరత్న, మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఎనలేనివని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఐక్యవేదిక అధ్యక్షుడు షేక్.నాయబ్ రసూల్, ముస్లిం సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు షేక్.హాజీగౌస్ అన్నారు. స్వయంకృషి స్వచ్ఛంద సేవాసంస్థ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కో ఆప్షన్ సభ్యులు షేక్.నాయబ్‌రసూల్, ఎంపీటీసీ షేక్.అబ్దుల్, వైఎస్సార్ సీపీ నాయకులు జె.గోవిందయ్య, ఖాజామొహిద్దీన్, సూరిపోగు మాల్యాద్రి పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన కళాశాలలో మౌలానా



టంగుటూరులో అబ్దుల్ కలామ్ ఆజాద్‌కు నివాళి

అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఎస్ఎస్.విజయపద్మ మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ ఏ విధంగా మన దేశానికి చేసిన కృషిని వివరించారు. ఓఎస్ఏ ఇన్‌చార్జి ఎం.కోమల విద్యార్థినులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో నిర్వాహకుడు గుమ్మడి వర్ధన రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి భారత రత్న మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి నిర్వహించారు. కేక్ కట్ చేసి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): కొండపిలో శనివారం గ్రంథపాలకుడు బి. కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ బాబూరావు, విశ్రాంత ప్రభుత్వ జూనియర్ కాలేజి లెక్చరర్ బీఎల్ నరసింహం, పాఠకులు పాల్గొన్నారు.



కొండపిలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



కందులూ ఉద్యాన కళాశాలలో నివాళులర్పిస్తున్న అసోసియేట్ డీన్, ప్రొఫెసర్లు

విహారయాత్రలతో విద్యార్థుల్లో ఉత్సాహం

సీఎస్‌పురం (పామూరు): విహారయాత్రలు విద్యార్థుల్లో ఉత్సాహం నింపడడంతోపాటు వారిని కలిసి మెలిసి ఉండేలా చేసి ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని కంభంపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సంజీవరాణి అన్నారు. మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం, పుణ్యక్షేత్రం భైరవ కోనకు శనివారం కంభంపాడు ఎంపీపీఎస్ విద్యార్థులు విహారయాత్రకు వెళ్లారు. ఈసందర్భంగా వారు ఆటపాటలతో సరదాగా గడిపారు. నిత్యం పాఠ్యాంశాలతో ఉండే విద్యార్థులకు విహారయాత్ర ఆటవిడుపుగా ఉంటుందని హెచ్ఎం అన్నారు.



భైరవకోన విహార యాత్రలో హెచ్ఎంతో విద్యార్థులు

నిబంధనల మేరకే బాణసంచా దుకాణాలు



సింగరాయకొండ: ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన దుకాణాలు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న లైసెన్స్‌దారులు 18 మంది బాణ సంచా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు ఎస్సై టి. శ్రీరామ్ తెలిపారు. మండల ప్రజలు ఈ దుకాణాల వద్దే బాణ సంచా కొనుగోలు చేయాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించి దుకాణాలు ఏర్పాటు చేస్తే పోలీసుకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుడు శ్రీరాంని ఆదర్శంగా తీసుకోవాలి

మర్రిపూడి: గణిత ఉపాధ్యాయుడు శ్రీరాం మురళి 23 సార్లు రక్తదానం చేశారని.. ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్ఎం తూగుట్ల భిక్షాల్‌రెడ్డి అన్నారు. గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న శ్రీరాం హజరత్ మురళీధర్‌రావు కనిగిరికి చెందిన టీకొట్టు సుబ్బారెడ్డికి ప్రమాదవశాత్తు కాలువిరిగి సర్జరీ నిమిత్తం హర్షిత సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డికి ఓ-పాజిటివ్ రక్తం అవసమైంది. దీంతో స్పందించిన గణిత ఉపాధ్యాయుడు శ్రీరాం మురళి 23వ సారి రక్తదానం చేశారు. మురళిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన వారుకూడా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిప్రాణాలు కాపాడాలని కోరారు. 23వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు శ్రీరాం మురళి ఆ పాఠశాల ఉపాధ్యాయులు సెనగపల్లి రమేష్, ఆదినారాయణ, అమరేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు.



రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీరాం మురళి

బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

వలేటివారిపాలెం: ప్రయాణికురాలిని వెనుక నుంచి బైక్ ఢీ కొట్టిన మండలంలోని మాలకొండలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు పామూరుకు చెందిన పి.ఆదిలక్ష్మి మాలకొండ దేవస్థానం దర్శనానంతరం పామూరు వెళ్లేందుకు మాలకొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కే క్రమంలో వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని బైక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనానికి సమాచరం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

బస్సును ఢీకొని ఇద్దరికి గాయాలు

వలేటివారిపాలెం: రాంగ్ రూట్లో వచ్చిన బస్సును ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని రోళ్లపాడు రోడ్డు సమీపంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు..ఉలవపాడుకు చెందిన రఘునాథ్‌రెడ్డి, కావలికి చెందిన కిష్టయ్య ఇరువురు వ్యక్తులు అయ్యప్పస్వామి మాల ధరించి మాలకొండకు వచ్చి స్వామిని దర్శించుకొని తిరుగు ప్రయాణంలో ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు. ప్రమాదంలో బైక్ మీద ఉన్న ఇద్దరికి గాయాలవ్వడంతో వారిని ముందుగా వైద్యం కోసం వలేటివారిపాలెం తరలించారు. ఇంతలో తమ బంధువులు రావడంతో మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో కందుకూరు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM

O.A. No.936/2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Santharavuru Branch, Bapatla District
VS
Guduri Yelamanda Naidu and anothers

To,
1. Guduri Yelamanda Naidu, S/o.Singaiah, H.No.1-288 A. Jammulapalem Village, Tanguturu Mandal, Prakasam Dist-523274.
2. Durbhakula Murali Krishna, S/o.Nageswara Rao, Flat No.102, Sri Sai Nivas Residency, Beside Sai Baba Temple, Lawyer Peta, Ongole, Prakasam Dist - 523002

SUMMONS TO DEFENDANTS

WHEREAS, **OA /936/2023** was listed before Hon'ble Presiding Officer / Registrar on **11.12.2023.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of **Rs.21,23,183/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-
(1) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(2) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(6) You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar** on **11.12.2023 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this date : 09th Day of November 2023

Signature of the Officer
Authorized to issue Summons

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM

O.A. No.897/2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Santharavuru Branch, Bapatla District
VS
Tulluri Premnadh and anothers

To,
1.Tulluri Premnadh, S/o.Sesaiah, D.No.6-38, Surareddy Palem Village, Tanguturu Mandal, Prakasam Dist, A.P.-523272.
2.Tullurui Jyoshna, W/o.T.Premanadh, D.No.6-38, Surareddy Palem Village, Tanguturu Mandal, Prakasam Dist. A.P.-523272.
3.Kakumani Koteswara Rao, S/o.Brahmaiah, D.No.3-245, Near Sivalayam, Jammulapalem Village, Tanguturu Mandal, Prakasam Dist, A.P.-523274.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA /897/2023** was listed before Hon'ble Presiding Officer / Registrar on **22.11.2023.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of **Rs.21,24,099/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-
(1) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(2) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(6) You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar** on **22.11.2023 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this date : 07th Day of November 2023

Signature of the Officer
Authorized to issue Summons

BEFORE THE HONOURABLE DEBT RECOVERY TRIBUNAL VISHAKHAPATNAM

O.A. No.946/2023

Summons under sub-section (4) of section 19 of the Act, read with Sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993

Union Bank of India, Santharavuru Branch, Bapatla District
VS
Kakumani Koteswara Rao and Others

To,
1.Kakumani Koteswara Rao, S/o.Brahmaiah, D.No.3-245, Near Sivalayam, Jammulapalem Village, Tanguturu Mandal, Prakasam Dist-523274.
2. Kakumani Sukanya, W/o.Kakumani Koteswara Rao, D.No.3-245, Near Sivalayam, Jammulapalem Village, Tanguturu Mandal, Prakasam Dist-523274.

SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS, **OA /946/2023** was listed before Hon'ble Presiding Officer / Registrar on **22.11.2023.**
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against You for recovery of debts of **Rs.21,16,587/-** (application along with copies of documents etc. annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, You, the defendants are directed as under :-
(1) to show cause within thirty days of the Service of summons as to why relief prayed for should not be granted;
(2) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(6) You are also directed to file the Written Statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/ Registrar** on **22.11.2023 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this Tribunal on this date : 07th Day of November 2023

Signature of the Officer
Authorized to issue Summons

यूनियन बैंक ऑफ़ इंडिया | Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
అంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] తేది.29.11.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ కలుపబడినవి.

నాగులుప్పలపాడు బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ చంద్రశేఖర్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9505974000

1) [illegible]
బకాయి మొత్తం : తేది.31.07.2023 నాటికి రూ.9,65,111.70 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.12,48,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,24,800/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

మార్కాపురం-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ మాచెర్ల శివ కుమార్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం.8553851234

2) [illegible]
బకాయి మొత్తం : తేది.31.07.2023 నాటికి రూ.18,22,341.90 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.38,25,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,82,500/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.39,000/-

కోర్టు వీధి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి శ్రీనివాసరావు | సంప్రదించవలసిన ఫోన్ నెం.9324800891

3) [illegible]
బకాయి మొత్తం : తేది. 30.09.2023 నాటికి రూ.4,33,77,025.41 పై [illegible]

స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఆస్తి నెం.1 : [illegible] (దస్తావేజు నెం.4211/2015).
రిజర్వు ధర : రూ.15,26,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,52,600/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.20,000/-

ఆస్తి నెం.2 : [illegible]
రిజర్వు ధర : రూ.24,92,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,49,200/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఆస్తి నెం.3 : [illegible]
రిజర్వు ధర : రూ.47,52,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,75,200/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.48,000/-

ఆస్తి నెం. 4 : [illegible]
రిజర్వు ధర : రూ.24,97,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,49,700/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఆస్తి నెం. 5 : [illegible]
రిజర్వు ధర : రూ.24,07,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,40,700/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఆస్తి నెం. 6 : [illegible] (దస్తావేజు నెం. 5838/2015).
రిజర్వు ధర : రూ.23,61,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,36,100/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.24,000/-

ఆస్తి నెం. 7 : [illegible]
రిజర్వు ధర : రూ.27,78,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,77,800/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.28,000/-

ఆస్తి నెం. 8 : [illegible]
రిజర్వు ధర : రూ.34,02,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,40,200/- | బిడ్ పెంపుదల మొత్తం: రూ.35,000/-

ఈ-వేలం తేది మరియు సమయం : 29-11-2023, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమనిబంధనల కొరకు చూడండి.
https://www.mstcecommerce.com/auctionhome.ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం
[illegible]

ప్రదేశం : ఒంగోలు, తేది : 09.11.2023 | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ కార్యాలయం, ఒంగోలు